సాక్షి ప్రకాశం

బుధవారం ၊ 27 ၊ డిసెంబర్ ၊ 2023



దేశంలోనే మెగా టోర్నీ ఆడుదాం ఆంధ్రా

దేశంలోనే అతిపెద్ద మెగా టోర్నీ 'ఆడుదాం ఆంధ్ర'ను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. - 8లో..



నాణ్యమైన పొగాకుకు అంతర్జాతీయంగా డిమాండ్

నాణ్యమైన పొగాకుకు అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉందని గుంటూరు రీజియన్ పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ అన్నారు. - 12లో..

గరిష్టం/కనిష్టం 30/22

వాతావరణం

పొగమంచు ఎక్కువగా ఉంటుంది. ఆకాశం మేఘావృతమై ఉంటుంది. చల్లటి గాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం తగదు



కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు అర్బన్: ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం తగదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను హెచ్చరించారు. ప్రకాశంభవనం నుంచి సంక్షేమ, అభివృద్ధి పనులపై మండల స్థాయి అధికారులతో మంగళవారం వీడియో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి పనులకు సంబంధించి ఆడిట్‌లో గుర్తించిన నగదును వెంటనే రికవరీ చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 100 రోజులు, హౌసింగ్ లబ్ధిదారులకు 90 రోజుల పనిదినాలు తప్పనిసరిగా కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు ప్రజలను అవగాహన కల్పించి నూరుశాతం అరికట్టాలన్నారు. హోటళ్లు, కళ్యాణమండపాలు, రెస్టారెంట్లు, దుకాణాల వద్ద ప్లాస్టిక్ వాడకం ఎక్కువగా ఉందని, అరికట్టాలని సూచించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఏఎన్ఎంలు అపరిశుభ్రతను గుర్తించి వెక్టర్ హౌజీస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను త్వరగా లబ్ధిదారులకు పంపిణీ చేసి ఈకేవైసీ పూర్తి చేయాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి బృందాలను ఏర్పాటు చేసి షెడ్యూల్‌ను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్‌కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. సచివాయల సిబ్బంది రెండు పూటల బయోమెట్రిక్‌హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు. ప్రభుత్వ సేవలకు సంబంధించిన నగదును వెంటనే ప్రభుత్వానికి జమ చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లను త్వరగా పూర్తి చేయాలన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ పేరయ్య, వ్యవసాయ శాఖ జేడీ శ్రీనివాసరావు, ఉద్యానవన శాఖ అధికారి గోపిచంద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

2 వరకు ఎస్పీ సెలవు

ఒంగోలు టౌన్: ఎస్పీ మలికా గర్గ్ వ్యక్తిగత పనుల నిమిత్తం సెలవుపై వెళ్లారు. బుధవారం నుంచి జనవరి 2వ తేదీ వరకు ఆమె సెలవులో ఉంటారు. నెల్లూరు ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి ఇన్‌చార్జి ఎస్పీగా వ్యవహరించనున్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ, సొసైటీ చైర్మన్ తదితరులు

ఒంగోలు రూరల్: క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని మాజీ వైస్ ఎంపీపీ అంచిపోగు రమేష్‌బాబు ఆధ్వర్యంలో కరవదిలో మూడురోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి చెడుగుడు పోటీలు ముగిశాయి. నాకౌట్ లీగ్ పద్ధతిలో జరిగిన పోటీలు హోరాహోరీగా సాగాయి. మొదటి బహుమతిని రూ.10116 చినగంజాం జట్టు, రెండో బహుమతి కరవదికి చెందిన ముప్పిరి కిషోర్ జట్టు రూ.7,116, మూడో బహుమతి రూ.5,116 అంచిపోగు రమేష్ యూత్‌ఫోర్స్ సాధించింది. నాల్గవ బహుమతి రూ.3,116 కొత్తపట్నం జట్టు, ఐదో బహుమతి రూ.2,500 గరికముక్కల శామ్యూల్ టీం, ఆరోవ బహుమతి వజ్జిరెడ్డిపాలెం జట్టు రూ.2,000 సాధించింది. ఒంగోలు ఎంపీపీ పల్లపోలు మల్లిఖార్జునరెడ్డి, కరవది సొసైటీ అధ్యక్షుడు వాకా కృష్ణరెడ్డి, మాజీ ఎంపీటీసీ జాజుల శ్రీనివాస్ పాల్గొని బహుమతులు అందజేశారు. అంపైర్‌గా మాజీ క్రీడాకారుడు కైలా శ్రీనివాస్ వ్యవహరించారు.

పున్నమి వెన్నెల్లో గిరి ప్రదక్షిణ



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న మహిళలు

ఒంగోలు: మెట్రో: మార్గశిర మాసం పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం నగరంలో స్థానిక కోర్టు సెంటర్ బాపూజీ గోసంరక్షణ సంఘం నుంచి వందలాది భక్తులు శ్రీగిరి ప్రదక్షిణ చేశారు. భక్తులు గోవిందనామ స్మరణ చేస్తూ శ్రీగిరి గిరి ప్రదక్షిణను కోర్టు సెంటర్, కేశవస్వామిపేట, శర్మా కాలేజ్ క్రికెట్ గ్రౌండ్, గద్దలగుంట, కొణిజేటి బస్టాండ్ మీదుగా శ్రీగిరి వెంకటేశ్వర స్వామిని, స్కందగిరి శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

ఈనాడు తొండాట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. దీన్ని ఓర్వలేని ఎల్లో పత్రిక తొండాటకు తెరతీసింది. బాగున్న స్థలాలు ఆటలకు పనికిరావంటూ అసత్య కథనాలను వండి వార్చింది. ప్రధాన సంచిక నుంచి జిల్లా పేజీ వరకూ బురద రాతలే. పోటీల్లో పాల్గొనేందుకు జిల్లాలో దాదాపు 2 లక్షల మంది పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. జిల్లావ్యాప్తంగా 550 క్రీడా మైదానాలను సిద్ధం చేసింది. మంగళవారం జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో పోటీలు ప్రారంభమయ్యాయి.

- ఆడుదాం ఆంధ్రాపై అక్కసు
- ఆట స్థలాలపై అసత్య కథనాలు
- బాగున్న మైదానాలపైనా బురద రాతలు
- పండుగ వాతావరణంలో ప్రారంభమైన పోటీలు

ఒంగోలు సెంట్రల్/టంగుటూరు/యర్రగొండపాలెం: విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా క్రీడాకారుల ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ వేదికలపై పోటీ సన్నద్ధమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం-ఆంధ్రా పేరుతో క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టింది. గ్రామ/వార్డు సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయి. 47 రోజుల పాటు జరిగే క్రీడా సంబరానికి జిల్లా అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలో దీనిని మంచి స్పంద వచ్చింది. దాదాపు 2 లక్షల మంది తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తోంది. ఇందుకు సంబంధించి జిల్లాలో 550 మైదానాలను సిద్ధం చేశారు. అలాగే 28 వేల కిట్లను సైతం పంపిణీ చేశారు. మంగళవారం ఈ పోటీలు జిల్లా వ్యాప్తంగా అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అన్ని ప్రాంతాల్లో భారీ జాతీయ పతాకాలతో ర్యాలీలు నిర్వహించారు.

ఈనాడు ప్రచురించిన మైదానాల వాస్తవ పరిస్థితి ఇది..

ఆడుదాం ఆంధ్రకు ఉపయోగిస్తున్న తాళ్లూరు వీకే ఉన్నత పాఠశాలలో ఆటస్థలం బాగుంది. వీకే ఉన్నత పాఠశాల, వీకే జూనియర్ కళాశాలకు సంబంధించి ఆటస్థలం చుట్టూ ప్రహరీతో వాకింగ్ ట్రాక్‌తో నిత్యం వాకర్స్‌తో కళకళలాడుతూ ఉంటుంది. అయితే వాకింగ్ ట్రాక్‌కు మధ్య ఉన్న స్థలంలో వర్షాలతో గడ్డి మొలకెత్తింది. ఆడుదాం ఆంధ్రకు పోటీలకు స్థలాలను పరిశీలించిన ఎంపీడీఓ కెవై కీర్తి, గ్రామకార్యదర్శి లక్ష్మీకాంత్‌ల ఆధ్వర్యంలో రోటోవేటర్‌తో గడ్డిని లేకుండా చేశారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. పోటీలు ప్రారంభానికి ముందే స్థలాన్ని బాగుచేయించారు. క్రీడా పోటీలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న అధికారులు, పోటీల్లో పాల్గొననున్న విద్యార్థులు ఈనాడు కథనాన్ని చూసి అవాక్కయ్యారు. బాగున్న మైదానంపై ఇలాంటి కథనాలు రాయడం సరికాదని తాళ్లూరు గ్రామ కార్యదర్శి లక్ష్మీకాంత్ అన్నారు.

మరుగుదొడ్డి పక్కన ఫొటో తీసి..

టంగుటూరు మండలం జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలంపైనా ఈనాడు తప్పుడు రాతలే. ఆటలు ఆడే మైదానాన్ని వదిలేసి గ్రౌండ్ చివర్లో ఉన్న మరుగుదొడ్ల పక్కన ఉన్న ఇసుక, కంకర ఫొటోలతో కథనం ప్రచురించింది. వాస్తవానికి క్రీడా మైదానం చాలా పెద్దది. క్రీడలకు అనువుగా ఉంటుంది. ఇవేమీ చూపించకుండా నాడు-నేడు పథకం కింద మరుగుదొడ్ల నిర్మాణానికి తోలిన ఇసుక, కంకర, ఇసుక మైదానానికి చివర్లో ఉన్నాయి. అవి పోటీలకు ఏమాత్రం అడ్డంకి కాదు. కానీ గ్రౌండ్ మొత్తం వదిలేసి చివర్లో ఉన్న కంకర ఫొటోలు ప్రచురించడం సరికాదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోటీలకు ఆట స్థలం అనువుగా ఉందని జమ్ములపాలెం పంచాయతీ కార్యదర్శి అరుణకుమారి తెలిపారు.

తాళ్లూరు వీకే ప్రభుత్వ పాఠశాలలో క్రీడా మైదానం





రెండు రోజుల కిందట రోటావేటర్‌తో గడ్డి తొలగింపు

అసత్య కథనాలతో అక్కసు..

ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై ఈనాడు దినపత్రిక విషం చిమ్మింది. మంగళవారం నుంచి పోటీలు ప్రారంభం కానుండడంతో ఈ కార్యక్రమంపై బురదజల్లుతూ అసత్య కథనాలు ప్రచురించింది. బాగున్న మైదానాలను సైతం బాగోలేవంటూ నిస్సిగ్గుగా తప్పుడు వార్తలను ఇచ్చింది. తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో క్రీడల అభివృద్ధికి ఆర్భాట ప్రకటనలే కానీ నిధులు మాత్రం అరకొరగా విదిల్చింది. తూ..తూ మంత్రంగా పనులు చేసి నిధులను మింగేశారు. ఆనాడు ఇవేమీ ఆపత్రికకు కనిపించలేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. క్రీడామైదానాల్లో వాస్తవ పరిస్థితిని కప్పిపుచ్చుతూ ఫొటోలతో కథనాలు ఇచ్చింది.

ఆట స్థలం బాగుంది



వీకే ఉన్నత, జూనియర్ కళాశాల ఆట స్థలం చాలా పెద్దది. ఆటలకు అనువుగా ఉంది. చిన్నపాటి గడ్డి ఉంటే తొలగించాలని చెప్పాం. రెండు రోజులకు ముందే దానిని తొలగించారు కూడా.

– కేవై కీర్తి, ఎంపీడీఓ, తాళ్లూరు



జమ్ములపాలెంలో క్రీడా మైదానం



జమ్ములపాలెంలో ప్రహరీ పక్కన ఉన్న ఇసుక, కంకర

ఆడుదాం.. కప్పు కొట్టేద్దాం..



బ్యాటింగ్ చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

- అట్టహాసంగా క్రీడా సంబరాలు
- ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభం
- కలెక్టరేట్ నుంచి మినీ స్టేడియం వరకు జాతీయ జెండాతో భారీ ర్యాలీ



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరాలు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. కలెక్టరేట్ వద్ద భారీ జాతీయ పతాకాన్ని కలెక్టర్ దినేష్‌కుమార్, మేయర్ గంగాడ సుజాత జెండా ఊపి ప్రారంభించారు. పోలీసు వాయిద్యాల హోరుతో ప్రారంభమైన ర్యాలీ కలెక్టరేట్ నుంచి 2 కిలోమీటర్ల మేర మినీ స్టేడియం వరకు సాగింది. మినీ స్టేడియంలో జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించగా, ఆడుదాం ఆంధ్రా పతాకాన్ని ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, మేయర్ గంగాడ సుజాత ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో తొలిసారిగా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, ఖోఖో పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 2 లక్షల మంది పేర్లను నమోదు చేసుకున్నారని చెప్పారు. పోటీల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 550 క్రీడా మైదానాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. మండల స్థాయి పోటీల్లో పాల్గొనే జట్టుకు బేసిక్ కిట్‌ను, నియోజకవర్గ స్థాయిలో జట్టుకు ప్రొఫెషనల్ స్పోర్ట్స్ కిట్లను ప్రభుత్వమే అందిస్తుందన్నారు. దీనికోసం 28 వేల కిట్లు ఇప్పటికే జట్లకు పంపిణీ చేసినట్లు చెప్పారు. మొత్తం 45 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా పండుగ నెలకొంటుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోటీల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.170 కోట్లు వెచ్చించిందన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. నేటి తరం స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్లకు అతుక్కుపోతున్నారని, తద్వారా మానసిక ఆందోళన పెరుగుతుందన్నారు. క్రీడల ద్వారా సమాజంతో మమేకమయ్యే అవకాశం లభిస్తుందని, మానవ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక స్పోర్ట్స్ పర్సన్ తయారు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ దిశగా ప్రభుత్వం క్రీడలను నిర్వహిస్తుందని, ఇందులో కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని స్ఫూర్తి అందించాలన్నారు. జిల్లా క్రీడాభివృద్ధి శాఖాధికారి గుంటి రాజరాజేశ్వరి మాట్లాడుతూ పోటీల నిర్వహణకు జిల్లా స్థాయిలో క్రీడాశాఖ తీసుకుంటున్న చర్యలను, కలెక్టర్ అందిస్తున్న సూచనలు గురించి వివరించారు. ఆడుదాం ఆంధ్రా జిల్లా అంబాసిడర్స్ మనోజ్ సాయి, హిమాంషాలు మాట్లాడుతూ కేవలం క్రీడల ద్వారానే తాము ఉన్నత స్థాయికి చేరుకోగలిగామన్నారు. ఆర్‌డీఓ విశ్వేశ్వరరావు, నగరపాలక సంస్థ కమిషనర్ యం.వెంకటేశ్వరరావు, జిల్లా క్రీడాభివృద్ధి శాఖాధికారి రాజరాజేశ్వరి, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి కె.వనజ, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్రా భాస్కరరావు, బొడ్డు సుబ్బారావు, జిల్లా అంబాసిడర్స్ మనోజ్ సాయి, హిమాంషా, శ్రీలక్ష్మి, గుంటి భక్తధృవుడు, కార్పొరేటర్లు పసుపులేటి విజయలక్ష్మి, ఈదర వెంకట సురేష్, ఆడుదాం ఆంధ్రా జిల్లా కో ఆర్డినేటర్ వై.శీనయ్య, పీడీలు ఎం.మోహన్‌రావు, పి.శివశంకర్, ఎస్.సురేష్, కోచ్‌లు పి.వేణు, బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రదర్శించిన యోగా డెమోను కలెక్టర్ తిలకించి విద్యార్థులను అభినందించారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాలీబాల్, క్రికెట్, షటిల్ ఆటల్లో కలెక్టర్ పాల్గొన్నారు.



ఆడుదాం ఆంధ్రా పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్

టీటీడీ ఆధ్వర్యంలో సత్యదేవుని వ్రతాలు



సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న దంపతులు

ఒంగోలు మెట్రో: టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం స్థానిక పెండ్యాల వారి సత్రంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. ప్రముఖ వేద పురోహితులు బ్రహ్మశ్రీ త్రినాథ చక్రవర్తి ఆధ్వర్యంలో 108 మంది దంపతులతో సత్యనారాయణ స్వామి వ్రతాన్ని జరిపించారు. టీటీడీ ప్రోగ్రాం అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ పర్యవేక్షణలో పెండ్యాల వారి సత్రం నిర్వాహకులు శోభాదేవి, శ్రీలక్ష్మి, రంగయ్య, శివప్రసాద్ పావని తదితరులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

చంద్రబాబు రాజకీయ చీడపురుగు



- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున

ఒంగోలు టౌన్: పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు ఒక పురుగు లాంటివాడని, ప్రజలకు మేలు చేయకపోయినా పచ్చని చెట్టు లాంటి రాష్ట్రాన్ని తన స్వార్థం కోసం తొలుస్తూనే ఉంటాడని రాష్ట్ర సాంఘిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున విమర్శించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ అతిథి గృహంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నేను ప్రజలకు ఇది చేశానని చెప్పుకునేందుకు చంద్రబాబుకు ఏం లేదని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా రూ.2కే కిలో బియ్యం పేటెంట్‌గా ఉందని, మహానేత వైఎస్సార్ ముఖ్యమంత్రిగా జనరంజకమైన పాలన అందించి ఆరోగ్యశ్రీని అమలు చేయడం పేటెంట్‌గా ఉందని, నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షమ పథకాలను అమలు చేసిన పేటెంట్ ఉందన్నారు. కానీ చంద్రబాబుకు ఎలాంటి పేటెంట్ లేదని విమర్శించారు. జగనన్న అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను పక్క రాష్ట్రాల్లో ఎన్నికల మేనిఫెస్టోగా పెట్టుకొని ఎన్నికలకు పోతున్నారని చెప్పారు. ప్రజలకు ఎలాంటి మేలు చేయకపోయినా ఏదో చేస్తానని మాట్లాడడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. ప్రజల కష్టాలు, బాగోగులను తెలుసుకోడానికి పాదయాత్ర చేస్తారని, రాజశేఖర్‌రెడ్డి కుటుంబం కూడా పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చాక ప్రజలకు మేలు చేసి చూపెట్టారన్నారు. లోకేష్ పాదయాత్ర అపశకునంతోనే ప్రారంభమైందన్నారు. పాదయాత్ర ప్రారంభించిన కొద్ది రోజులకే తండ్రి జైలుకు వెళ్లాడని ఎద్దేవా చేశారు. తారకరత్న చనిపోయినప్పుడు పాదయాత్ర కొనసాగించి తండ్రి జైలుకు వెళ్లగానే పాదయాత్రను ఆపేసి ఢిల్లీకి పారిపోయాడన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లడం భరించలేక అనేక మంది అభిమానులు చనిపోయారని, వారికి చెక్కులు ఇస్తానంటూ యాత్రకు బయలుదేరిన తల్లి కూడా చంద్రబాబు జైలు నుంచి బయటకు రాగానే యాత్ర మానేసి పారిపోయిందన్నారు. మళ్లీ ఇప్పుడు యువగళం అంటూ వచ్చి నేను ఎర్రపుస్తకం తెచ్చానంటున్నాడని మండిపడ్డారు. ప్రజలను పక్కదోవ పట్టిస్తే మాత్రం బాగుండదని హెచ్చరించారు.

నియోజకవర్గాలు మార్చడం సహజం..

నియోజకవర్గాలను మార్చడం గురించి తప్పుడు వ్యాఖ్యానాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లో ఇలాంటివి సహజమేనని, నియోజకవర్గాలను మార్చడానికి ఎవరికైనా దమ్ము ఉండాలన్నారు.

మా నాయకుడి బొమ్మతో మేము గెలుస్తాం అని స్పష్టం చేశారు. కడప జిల్లా రాజకీయాల గురించి మీ పత్రికల్లో తప్పుడు రాతలు రాస్తున్నారని, రాజశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి గురించి తప్పుడు రాతలు రాయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. జర్నలిజం విలువలను పాతరేసి పబ్బం గడుపుకోవడాన్ని ప్రజలు విశ్వసించరని చెప్పారు. జర్నలిస్టులు అంటే మాకు ప్రాణమని, వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరుతామన్నారు.

ఎవరొచ్చినా ఏం చేయలేరు..

ఏదైనా మాట ఇస్తే చేసి తీరుతారని జగనన్నపై ప్రజలకు నమ్మకం ఉందన్నారు. బీహార్‌లో పార్టీ పెట్టి, పాదయాత్రలు చేసి చేతులెత్తేసిన పీకేలు ఎంతమంది వచ్చినా మాకు భయం లేదన్నారు.

అంగన్‌వాడీలకు మేమే సాయం చేశాం..

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేందుకు చేయాల్సినదంతా చేస్తున్నామని చెప్పారు. సంతనూతలపాడులో అసమ్మతివాదులు ఎవరు లేరని అంతా మా వాళ్లే ఉన్నారన్నారు. పార్టీలో ఎలాంటి అసమ్మతి లేదని స్పష్టం చేశారు.




మార్కాపురంలో ర్యాలీలో పాల్గొన్న మంత్రి సురేష్, ఎమ్మెల్యే కేపీ తదితరులు


చీమకుర్తిలో ర్యాలీని ప్రారంభిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి


దర్శిలో క్రీడా జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్


ఒంగోలు మినీ స్టేడియంలో క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్, పక్కన నగర కమిషనర్ వెంకటేశ్వరరావు


కనిగిరిలో భారీ జాతీయ పతాకంతో ర్యాలీ


ఒంగోలు మినీ స్టేడియంలో జాతీయ పతకానికి అధికారుల వందనం

ఊరూవాడా..

క్రీడా సంబరం

గ్రామీణ స్థాయిలో మెరికల్లాంటి క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం.. ఆంధ్రా క్రీడా పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు జిల్లాలోని గ్రామ/వార్డు సచివాలయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలను ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పర్యవేక్షించారు. క్రీడా సంబరం ప్రారంభోత్సవం సందర్భంగా పలుచోట్ల భారీ జాతీయ జెండాలతో ర్యాలీలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


చీమకుర్తిలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ


టంగుటూరులో ఉత్సాహంగా వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు


ఒంగోలు మినీ స్టేడియంలో యువత యోగాసనాలు


పొదిలి : ఉప్పలపాడులో ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయినులు


పుల్లలచెరువులో కబడ్డీలో తలపడుతున్న యువకులు


కంభం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఖోఖో ఆడుతున్న మహిళలు

జనవరి 2 వరకు టెన్త్ పరీక్ష ఫీజు గడువు

ఒంగోలు: ఈ విద్యా సంవవత్సరంలో పదో తరగతి పరీక్షలు రాసేందుకు తత్కాల్ విధానంలో ఫీజు చెల్లించేందుకు జనవరి 2వ తేదీ వరకు విద్యా శాఖ అవకాశం కల్పించిందని డీఈఓ వీఎస్ సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు పరీక్ష ఫీజుకు అదనంగా రూ.500 చెల్లించాలని స్పష్టం చేశారు. హెడ్మాస్టర్లు గడువులోగా ఫీజు జమ చేయడంతోపాటు, నామినల్ రోల్స్‌ను ఆన్‌లైన్‌లో పంపాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

e-ప్రొక్యూర్ మెంట్ స్వల్పకాలిక టెండర్ నోటీసు

కార్యనిర్వాహక ఇంజనీరు, ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఒంగోలు వారి కార్యాలయపు e-ప్రొక్యూర్‌మెంట్ స్వల్పకాలిక టెండరు నిబ్ నెం.13/2023-24 తేది: 26.12.2023 ద్వారా 5.00 లక్షల విలువ గల 1 పనికి (త్రిపురాంతకం మండలము మరియు గ్రామములో గల లైబ్రరీ భవనము మిగులు పనులు పూర్తి చేయుట) అర్హత గల కాంట్రాక్టర్ల నుండి e-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. టెండరు షెడ్యూళ్ళను తేది: 27.12.2023 రా.గం.11.30 నుండి తేది: 02.01.2024 మ. గం.02.30 వరకు డౌన్లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది: 02.01.2024 సా. గం.04.00 వరకు మరియు బిడ్డు తేది: 02.01.2024 సా. గం.04.30 నుండి తెరవబడును. ఇతర వివరముల కొరకు సెల్ 9908661999 కు ఫోను చేసి తెలుసుకొనవచ్చును.

సం/- పి.భాస్కరబాబు, కార్యనిర్వాహక ఇంజనీరు, ఏ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఒంగోలు

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS

■ M.Com, M.A English - Spot / MQ Admissions Last Date: 29/12/2023. Ladies No Fee, Gents- 5000/-. PLNM Degree College, Opp: ANU, Guntur. ✆ 9177408565 [G-781741]

Real Estate

PLOT FOR SALE

■ మేదరమెట్లలో 180 ఎకరాల మెగా గేటెడ్ గజం 5900, హౌస్ 33 లక్షలు, ఒంగోలులో తక్కువ రేటుకే ప్లాట్స్, అద్దంకి దగ్గర 100 ఎ॥ 3 సం॥ మొక్కలు 22 సెంట్లు 96 శ్రీగంధం మొక్కలు 6.5 లక్షలు ✆ 93904 51999 [O-192037]

■ కందుకూరు పట్టణంలో తూర్పు ఫేసింగ్ తో గల 30 గదులు ఇంటి స్థలం (ప్లాట్స్) అమ్మబడును. (2 ప్లాట్లు) గది:20,000/- మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. సం॥ ✆ 97042 50705. [O-192055]

■ Banjara Hills, Road No. 3, 200 Sq.yards Open Plot. (Size: 40'x45') N/F, Reg. Document. U.L.C.N.O.C. Near Kalyani Mandapam. Mr. Khaja. PH: 8639447160. [HA-1034]

Services

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [H-42904]

వధువు కావలెను

■ బ్రాహ్మణ 28సం॥లు, హైట్ 5.8, 10th క్లాస్ చదివి పౌరోహిత్యం చేస్తూ నెలకు 30 వేలు సంపాదిస్తున్న స్థిరాస్తి కూడా కలిగివున్న బ్రాహ్మణుడికి శాఖ పట్టింపులేని బ్రాహ్మణవధువు కావలెను.డైరెక్టపార్టీ. 99084 58520 [G-1623]

వివరాలకు సంప్రదించండి :
క్లాసిఫైడ్స్ :
ఒంగోలు
90102 02856
90102 02762

Wanted

■ Dr'Labs - (డాక్టర్స్ ల్యాబ్స్) - ఒంగోలు నందు పనిచేయుటకు పార్ట్ / ఫుల్ టైమ్ స్టాఫ్ M/F వెంటనే కావలెను. Q: 10th - డిగ్రీ, DMLT, M.Sc జీ॥ Rs: 5K-20K వరకు సం॥ ✆ 90004 51765. [O-192056]

■ ఒంగోలులో ప్రముఖ రెస్టారెంట్‌కు M/F క్యాషియర్, స్టివార్డ్స్, స్టాల్‌బాయ్స్ మరియు ప్లేట్స్, పాత్రలు శుభ్రం చేయుటకు అడమనుషులు కా॥ సం॥ ✆ 9666047473, 92967 08883. [O-192036]

■ విజయవాడలో ఇంటి దగ్గరేవుండి పేషెంట్స్‌లను / పెద్దవారిని చూసుకొనుటకు అనుభవం ఉన్న M/F కేర్‌టేకర్స్ / నర్సులు కావలెను. రూమ్ + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 78158 35561 [B-516]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మెసేజ్‌లు పంపిస్తూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 7702518530, 8019341329. [M-1167569]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167568]

■ సెక్యూరిటీ Head Guards, Guards 12 గం॥ డ్యూటీ చేయుటకు ప్రకాశం జిల్లా అద్దంకి దగ్గరలో అర్జంటుగా కావలెను. ✆ 94903 80213, 94902 48039 [B-190903]

■ నెల్లూరు, నారాయణ హాస్పిటల్‌లో సెక్యూరిటి గార్డ్స్ 50 మంది కావలెను. జీతం: 13000/-, రూం ఫ్రీ. శ్రీరాజరాజేశ్వరి సెక్యూరిటి సర్వీసెస్, నెల్లూరు. సంప్ర: 80082 02789, 70825 59533. [NA-22992]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18k సంప్ర: 9160900024 / 9640400073. [HA-1035]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

దేశంలోనే మెగా టోర్నీ 'ఆడుదాం.. ఆంధ్రా'

- క్రీడలకు సీఎం వైఎస్ జగన్ అత్యంత ప్రాధాన్యత
- మార్కాపురంలో క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి ఆదిమూలపు సురేష్
- క్రీడాజ్యోతి ర్యాలీలో పాల్గొన్న జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందిస్తున్న మంత్రి సురేష్, జేసీ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: గ్రామస్థాయిలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీసేందుకు దేశంలోనే అతిపెద్ద మెగా టోర్నీ 'ఆడుదాం ఆంధ్ర'ను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 47 రోజుల పాటు క్రీడా సంబరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మంగళవారం మార్కాపురం పట్టణంలో ఆడుదాం ఆంధ్రా పోటీలను జేసీ కె.శ్రీనివాసులు, సబ్‌కలెక్టర్ రాహుల్‌మీనా, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డితో కలిసి క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. పాతబస్టాండులోని వైఎస్సార్ విగ్రహం నుంచి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల వరకూ ర్యాలీ నిర్వహించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 34.19 లక్షల మంది క్రీడాకారులు పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, దాదాపు 89 లక్షలకుపైగా ప్రేక్షకులు చూడనున్నారని వివరించారు. పోటీలకు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను బ్రాండ్ అంబాసిడర్లుగా ప్రభుత్వం నియమించిందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ డబుల్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

జేసీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆడుదాం ఆంధ్రా పోటీలకు జిల్లాలో 2 లక్షల మంది క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వెల్లడించారు. 24 వేల కిట్లను ప్రభుత్వం అందించినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ.. ఆడుదాం ఆంధ్రా పోటీలతో రాష్ట్రమంతా పండగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. క్రీడాకారులు తమలో దాగున్న ప్రతిభను ప్రదర్శించేందుకు పోటీలు చక్కటి వేదిక అని చెప్పారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. సబ్ కలెక్టర్ రాహుల్‌మీనా, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, డీఎల్‌డీఓ సాయికుమార్, ఎంపీడీఓ చందన, ఎంపీపీ అరుణా చెంచిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ గిరికుమార్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, తర్లుపాడు ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, కౌన్సిలర్లు కొత్త కృష్ణ, సిరాజ్, కరిముల్లా, నగేష్, వైఎస్సార్ సీపీ నాయకులు, వివిధ పాఠశాలల పీఈటీలు, కోఆప్షన్ సభ్యులు,, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నిరుద్యోగ రహిత ఏపీనే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్
- దర్శిలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి: ఆంధ్రప్రదేశ్‌ను నిరుద్యోగ రహితంగా తీర్చిదిద్దేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి నెలా ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. దర్శిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మెగా జాబ్‌మేళా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెగా జాబ్‌మేళాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగం రాని వారు నిరాశ చెందకుండా ఏపీపీఎస్ఎస్‌డీసీ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్, డీఆర్‌డీఏ, సీడాప్ ద్వారా దర్శి డిగ్రీకళాశాలలోని స్కిల్ హబ్‌లో అకౌంట్ ఎగ్జిక్యూటివ్ కోర్స్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, రిటైల్ అసోసియేట్ కోర్సుల్లో చేరాలని చెప్పారు. జాబ్‌మేళాలో 12 కంపెనీలు పాల్గొనగా 262 మంది యువత హాజరయ్యారు. 108 మంది సెలెక్ట్ కాగా 28 మందిని షార్ట్‌లిస్ట్ చేశారు. సెలెక్ట్ అయిన వారికి ఆఫర్ లెటర్లు అందజేశారు. డీఆర్‌డీఏ పీడీ రవికుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లోకేశ్వరరావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సావిత్రమ్మ, నగేష్, డీఈఓ భరద్వాజ్, జేఈఓ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుల దాతృత్వం

- మూడేళ్ల బాలుడి వైద్యానికి రూ.లక్ష ఆర్థిక సాయం


మస్తాన్‌వలికి నగదు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సింగరాయకొండ: ప్రమాదవశాత్తు వేడిగా ఉన్న సాంబారు డేగిసాలో పడి శరీరం కాలి ప్రమాదకర స్థితిలో ఉన్న మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ టీడీ నగర్‌కు చెందిన ఎం.మస్తాన్‌వలి కుమారుడు మహమ్మద్(3) చికిత్సకు వైఎస్సార్ సీపీ నాయకులు అండగా నిలిచారు. పార్టీ నేత షేక్ పటేల్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ప్రస్తుతం మహమ్మద్ విజయవాడలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. చిన్నారి చికిత్స కోసం రోజుకు రూ.30 వేలు ఖర్చవుతోందని తండ్రి మస్తాన్‌వలి సామాజిక మాధ్యమాలను ఆశ్రయించడంతో స్పందించిన వైఎస్సార్ సీపీ నాయకుడు షేక్ పటేల్ ఆ పార్టీ నాయకుల సహకారంతో రూ.లక్ష సేకరించి మంగళవారం విజయవాడలోని ఆస్పత్రికి వెళ్లి అందించారు. వైఎస్సార్ సీపీ నాయకులకు మస్తానవలి కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి షేక్ సుల్తాన్‌బాషా, షేక్ సలీంబాషా, షేక్ సలీం, సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన వైఎస్సార్ జిల్లా గిత్తలు


పందెంలో పోటీ పడుతున్న ఎడ్ల జత

పెద్దారవీడు: మండలంలోని దేవరాజుగట్టు సమీపంలో సమర్థ సద్గురు కాశినాయనస్వామి 28వ ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి సీనియర్ విభాగం ఎడ్ల పందెంలో వైఎస్సార్ కడప జిల్లా ఎడ్ల జత విజేతగా నిలిచాయి. పొద్దుటూరు పట్టణం వైఎంఆర్ కాలనీ చెందిన దొరిశెల గురివిరెడ్డి ఎడ్ల జతకు ప్రథమ బహుమతి రూ.50,116ను మార్కాపురం ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, టంగుటూరుకు చెందిన మక్కెన కోటేశ్వరరావు ఎడ్లకు ద్వితీయ బహుమతి రూ.35,116ను చల్లా సుబ్బారెడ్డి, ఇమ్మడిశెట్టి చిన్నవీరరావు, నాలుగో బహుమతి రూ.10,116ను గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గుంటూరు జిల్లా లింగాయపాలేనికి చెందిన యల్లం సాంబశివరావు ఎడ్లకు తృతీయ బహుమతి రూ.20,116ను గుండారెడ్డి శ్రీనివాసరెడ్డి, రాచర్ల మండలం సత్యవేలు గ్రామానికి చెందిన బత్తుల బాలరాజు ఎడ్లకు ఐదో బహుమతి రూ.5,116ను బట్టగిరి లక్ష్మీరెడ్డి అందజేశారు. ఎడ్ల పోటీలను తిలకించేందుకు పశ్చిమ ప్రకాశానికి చెందిన రైతులు భారీగా హాజరయ్యారు.

థెరీసమ్మ ఆశయాలు కొనసాగిస్తాం

- మాతృమూర్తికి మంత్రి సురేష్ ఘన నివాళులు


థెరీసమ్మ ఘాట్‌లో నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్, కుటుంబ సభ్యులు

మార్కాపురం: తమ తల్లిదండ్రులు డాక్టర్ సామ్యేల్ జార్జి, చెరుకూరి థెరీసమ్మ ఆశయాలను కొనసాగిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. థెరీసమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక జార్జి కళాశాలలోని చాపెల్ హాలు జార్జి గ్రీన్స్ వద్ద మంగళవారం రాత్రి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. థెరీసమ్మ ఘాట్‌లో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో తన తల్లిదండ్రులు జిల్లాలోనే మొదటి ఇంజినీరింగ్ కళాశాలను మార్కాపురంలో స్థాపించారని, వారి ఆశయాల సాధనలో రాజీ పడబోమని చెప్పారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మంత్రి సతీమణి, ఇన్‌కమ్‌ట్యాక్స్ కమిషనర్ విజయలక్ష్మి, కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్, ప్రిన్సిపాల్ రాజబాబు, డీన్ మస్తానయ్య, యర్రగొండపాలెం, కొండపి నియోజకవర్గాల వైఎస్సార్ సీపీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మంగళవారం ఉదయం థెరీసమ్మ ఘాట్‌లో మంత్రి సోదరుడు డాక్టర్ ఆదిమూలపు సతీష్ నివాళులర్పించారు.


పొగాకు బ్యారన్ దగ్ధం

- రూ.3 లక్షల మేర నష్టం


కాలిపోయిన పొగాకు బ్యారన్ లోపలి భాగం

కనిగిరి రూరల్: ప్రమాదవశాత్తు పొగాకు బ్యారన్ దగ్ధమైన సంఘటన మంగళవారం కనిగిరి మండలం శ్రీరంగాపురంలో చోటుచేసుకుంది. అగ్నిమాపక అధికారి రామకృష్ణ కథనం మేరకు.. గ్రామానికి చెందిన రైతు కంది బ్రహ్మారెడ్డికి చెందిన పొగాకు బ్యారన్‌లో ఒక్కసారిగా నిప్పురవ్వలు ఎగసిపడి మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో మంటలు ఆర్పారు. అప్పటికే బ్యారన్ తగలబడి సుమారు రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతు బ్రహ్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

నేలబావిలో పడి యువకుడు మృతి



టంగుటూరు: బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సూరారెడ్డిపాలెం గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన రాచపూడి ఆదిత్య(19) ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బహిర్భూమికి వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టపక్కల గాలించారు. ఫోన్, చెప్పులు నేలబావి వద్ద గమనించి పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై ఖాదర్‌బాషా, ఫైర్ పోలీసు సిబ్బంది రెండు గంటల పాటు వెతికారు. చివరకు మృతదేహం బావిలో లభ్యమైంది. మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం జీజీహెచ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గడప గడపలో ఆనందం

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలతో గడప గడపలో సంతోషం వెల్లివిరుస్తోందని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్జలకొండ గ్రామ పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి సంక్షేమ లబ్ధిని వివరించారు. జెడ్పీటీసీ నారుబాపన్‌రెడ్డి, ఎంపీటీసీలు రమేష్, మాలపాటి శ్రీనివాసరెడ్డి, కందురు మల్లారెడ్డి, ఎంపీడీఓ తోట చందన, ఏపీఓ రమేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణ యాదవ్, పార్టీ నాయకులు గాయం నాగేంద్రరెడ్డి, కొలగొట్ల శివారెడ్డి, పొందుగుల శ్రీనివాసరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.